ప్రజాశక్తి
బుధవారం 13 సెప్టెంబర్ 2023
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

దిద్దుబాటు, సంస్కరణలు అవసరం

◆ మహిళా ఖైదీలకు ప్రత్యేక కారాగారాలు ఉండాలి

◆ జైళ్ల ఉన్నతాధికారుల జాతీయ సదస్సులో పలువురు ఉద్ఘాటన

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

జైళ్లలో ఖైదీలకు మౌలిక వసతులు, సంక్షేమం, ఆరోగ్యం, సాంస్కృతిక వికాసం, పునరావాసం వంటి ప్రాథమిక హక్కులపై పలు రాష్ట్రాలకు చెందిన జైళ్ల శాఖల డిజిలు, ఐజిలు, జైళ్ల సూపరింటెండెంట్ స్థాయి ఉన్నతాధికారుల పేనల్ కమిటీలు గొంతెత్తాయి. విశాఖలోని రుషికొండ సాయిప్రియా రిసార్ట్స్‌లో ఈ నెల 11న ప్రారంభమైన 'రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల జైళ్ల ఉన్నతాధికారుల జాతీయ సదస్సు' మంగళవారం సాయంత్రంతో ముగిసింది. ఈ సదస్సు విజయవంతంగా సాగింది. ముగింపు రోజైన మంగళవారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొని దిశానిర్దేశం చేశారు. కక్ష సాధించడం కోసం శిక్ష ఉండకూడదని, నేరానికే గుణపాఠంలా.. నేరస్తున్ని సంస్కరించే విధంగా జరిమానా లేదా శిక్ష ఉండాలని ఆయన ఉద్ఘాటించారు.

గవర్నర్‌తో పలు రాష్ట్రాల జైళ్ల అధికారులు

మహిళలకు ప్రత్యేక జైళ్లు

ప్రత్యేక జైళ్లతోనే మహిళా ఖైదీల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పలు రాష్ట్రాలకు చెందిన జైళ్ల మహిళా ఉన్నతాధికారులు తెలిపారు. రాష్ట్రాల్లోని అన్ని జిల్లాల జైళ్లలో మహిళలు నిర్లక్ష్యానికి గురౌతున్నారని, వారి పిల్లలు అనాథులుగా మిగతా 2లో..

విశాఖలో టిడిపి కార్యకర్తల పాదయాత్రను అడ్డుకుంటున్న పోలీసులు

25 మంది టిడిపి నేతల అరెస్టు

పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు వార్త మెయిన్‌లో..

ప్రధాన ఓడరేవులలో..

విశాఖ పోర్టుకు మూడో ర్యాంకు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూలై కాలానికి ప్రధాన ఓడరేవులలో విశాఖ పోర్టు అథారిటీ మూడో ర్యాంకు సాధించినట్టు ఉన్నతాధికారులు వెల్లడించారు. దేశంలోని అన్ని ప్రధాన పోర్టుల పనితీరును పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి మంగళవారం సమీక్షించి ఈ నిర్ణయాన్ని ప్రకటించారన్నారు. కార్గో వాల్యూమ్, పిబిడి, టర్న్ రౌండ్ టైమ్, ఒఎస్‌బిడి, తదితర విభాగాల్లో విశాఖ పోర్టు మంచి ప్రగతి కనబరిచినట్టు తెలిపారు. 33.14 మిలియన్ టన్నులను హ్యాండిల్ చేయడం ద్వారా ఓడరేవు కార్గో పరిమాణంలో మంచి మెరుగుదలను చూపిందన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే మిగతా 2లో..

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో
43వ వసంతంలోకి అడుగిడిన ప్రజాశక్తి దినపత్రికకు
హృదయపూర్వక శుభాకాంక్షలు

డాక్టర్ బి.ఈశ్వర్‌ప్రసాద్
సూపరింటెండెంట్
వైద్యాధికారులు
మరియు వైద్య సిబ్బంది
50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నక్కపల్లి, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో
43వ వసంతంలోకి అడుగిడిన
ప్రజాశక్తి దినపత్రికకు శుభాకాంక్షలు

KARANAM TRINADHA SANTOSH
M.B.A., M.Com, LL.B, (CFP)
FINANCIAL PLANNER
9000234058
(Off) 0891-4856822
KTS
INVESTMENTS & FINANCIAL SOLUTIONS
OUR SERVICES
Life Insurance
* Term Plans
* Tax Saving plans
- Endowment
- Money Back
- Life Long Income
Legal Services
* Civil / Criminal
* Family Counselling
Investments
* Mutual Funds
* AAA Rated FDs
General Insurance
* Health Policies
* Vehicle Insurance
* Accidental Policies
Real Estates
* Property Buy/Sell
* Property Legal Opinion
Loans
* Personal Loans
* Home Loans
* Mortgage Loans
Our Association with
TATA AIA LIFE INSURANCE
LIC HFL
BAJAJ Allianz
STAR Health Insurance
niva Health Insurance
Manipal Cigna
ICICI PRUDENTIAL
SBI general
ONE STOP SOLUTION FOR ALL YOUR FINANCIAL NEEDS
47-3-18, Shop No.2&3, Sri Nilaya Complex,
Opp. Gayatri College, 5th Lane, Dwarakanagar, Visakhapatnam-530016. AP

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో ప్రతి అక్షరం-ప్రజల పక్షం
అనే నినాదంతో 43వ వసంతంలోకి అడుగిడిన
ప్రజాశక్తి దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు

KSR KUMARI
Incharge Principal
Dr. BR Ambedkar Gurukulam Girls
Nakkapalli Mandalm, Anakapalli Dist.
and STAFF

మొదటి పేజీ తరువాయి..

దిద్దుబాటు, సంస్కరణలు అవసరం

మారి పునరావాసానికి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం 10 గంటలకు జరిగిన 'ఉమెన్ అండ్ చిల్డ్రన్ ఇంప్రిజన్‌మెంట్ మెరిట్స్ అండ్ ఛాలెంజెస్' అన్న అంశంపై పేనల్ చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా మధ్యప్రదేశ్ జైళ్ల శాఖకు చెందిన సూపరింటెండెంట్ సెఫాలీ దివారీ మాట్లాడుతూ 75 ఏళ్ల స్వాతంత్ర్య దేశంలో మహిళా ఖైదీలు జైళ్లలో అష్టకష్టాలు, లైంగిక వేధింపులకు గురౌతున్నారని ఆవేదన చెందారు. ప్రత్యేక జైళ్లే మహిళలు ఎదుర్కొంటున్న వివక్ష, పునరావాసం వంటి సమస్యలకు పరిష్కారమన్నారు. ఖైదు చేయబడిన వారిలో గృహిణులే అత్యధికంగా ఉన్నారన్నారు. వీరిలో 50 శాతం గ్రామీణ ప్రాంతాల నుంచే జైళ్లలోకి నెట్టబడుతున్నారన్నారు. బాత్ రూమ్‌లు, టాయ్‌లెట్‌లు, ఒకే గేటు ద్వారా వెళ్లి రావడం వంటి పరిస్థితులు దేశంలోని జైళ్లలో 79 శాతం ఉండడం దురదృష్టకరమన్నారు. ముఖ్యంగా 60 శాతం బాత్‌రూమ్‌లను పురుషులు, మహిళలు ఆయా జైళ్లలో వినియోగిస్తున్న దుస్థితి నేటికీ ఉందన్నారు. 2023 మోడల్ జైళ్ల సంస్కరణలు ఈ పరిస్థితులను కొంతైనా మార్చితే తప్ప మహిళలకు రక్షణ లేదన్నారు. 13 మహిళా జైళ్లలో పురుష అధికారులు, సిబ్బంది ఉండడం బాధాకరమన్నారు.

మహిళా ఖైదీల పిల్లల బాధ్యత ప్రభుత్వాలకు పట్టాలి

మహిళా ఖైదీల పిల్లలను సమాజం సరైన దృష్టితో చూసే పరిస్థితులూ ఎక్కడా లేవని, వారి చదువు, సంక్షేమం, ఆట, పాట, తల్లి పునరావాసం వంటి అంశాలను జైళ్ల పరిపాలనలో సరిదిద్దే సంస్కరణలు దేశంలోని అన్ని జైళ్లలోనూ రావాలని ఆకాంక్షించారు. చాలా రాష్ట్రాల్లో మహిళా ఖైదీల పిల్లలకు స్కూళ్లలో అడ్మిషన్స్ ఇవ్వడం లేదన్న విషయం పంజాబ్, యుపి, గుజరాత్, హర్యానా, చండీఘర్ రాష్ట్రాల్లో నిర్వహించిన సర్వేలో వెల్లడైందన్నారు. దేశమంతటా మహిళలకు ప్రత్యేక జైళ్లు ఉండాల్సి ఉండగా 1997లో ఉత్తరప్రదేశ్‌లోని 5 మహిళా జైళ్లను మూసెయ్యడం శోచనీయమని సెఫాలీ దివారీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకంటే పూర్ ప్లానింగ్ ఎక్కడైనా ఉంటుందా ? అని ప్రశ్నించారు. మధ్యప్రదేశ్‌లోగల ఒక మహిళా జైలులో తమ హయాంలో కొన్ని పాలనా దిద్దుబాట్లతో మహిళలకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.

కర్నాటకలో 33 శాతం రిజర్వేషన్ అమలు: కర్నాటక డిజి మాలినీ

కర్నాటక రాష్ట్రానికి చెందిన జైళ్ల శాఖ రాష్ట్ర డిజి మాలినీ కృష్ణమూర్తి ఈ సదస్సులో మాట్లాడుతూ చాలా రాష్ట్రాల్లో మహిళా జైళ్లలో పురుషులు ఉండడం బాధాకరమని, అందుకు విరుద్ధంగా కర్నాటక రాష్ట్రంలో 33 శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తూ ఉద్యోగాలను మహిళలకే ఇస్తున్నామని అన్నారు. మహిళా ఖైదీల పిల్లలకు ప్లే స్కూల్స్ నిర్వహిస్తున్నామన్నారు. వృత్తి విద్యా సాంకేతిక కోర్సుల్లో మహిళలకు శిక్షణ ఇస్తున్నామని, పునరావాసం కల్పిస్తున్నామని తెలిపారు. దేశంలో చాలా జైళ్లలో మహిళల కోసం లైబ్రరీలు, క్యాంటీన్ సౌకర్యాలు కల్పించాల్సి ఉందన్నారు. సదస్సులో విశాఖ సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ కిశోర్ కుమార్, రాజమండ్రి, ఇతర జిల్లాల జైళ్ల అధికారులు పాల్గొన్నారు.

విశాఖ పోర్టుకు మూడో ర్యాంకు

పిబిడి, టిఆర్‌టిలలో 16 శాతం, ఒఎస్‌బిడిలో 14 శాతం మెరుగుదల కనిపించిందన్నారు. మంచి ర్యాంకింగ్ సాధించడంలో కీలకపాత్ర పోషించిన సిబ్బందిని పోర్ట్ చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు అభినందించారు.

చంద్రబాబు అరెస్టు దారుణం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు జగన్ ప్రభుత్వ అణచివేతలో భాగమేనని జనసేన పిఎసి సభ్యుడు కోన తాతారావు, నాయకులు పంచకర్ల రమేష్‌బాబు పేర్కొన్నారు. హోటల్ మేఘాలయాలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. వైసిపి మంత్రుల మాటలు దారుణంగా ఉన్నాయన్నారు.

కార్పొరేట్లతో అడవి నాశనం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రభుత్వ అండదండలతో కార్పొరేట్ శక్తులు అడవిని నాశనం చేస్తున్నాయని పలువురు వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఎఐకెఎంకెఎస్ ఆధ్వర్యంలో అఖిల భారత ఆదివాసీ సభ మంగళవారం సాయంత్రం ప్రభుత్వ మహిళా కళాశాల ఎదురుగా ఉన్న స్థలంలో జరిగింది. రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.వర్మ, ఎఐఎఫ్‌టియు న్యూ అధ్యక్షులు గుర్రం విజయ్ కుమార్, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య తదితరులు మాట్లాడారు. మరో 8 మాసాలలో పార్లమెంటుకు ఎన్నికలు జరగబోతున్న వేళ ఆదివాసుల మనుగడను ప్రశ్నార్థకం చేసేలా అటవీ సంరక్షణ చట్టానికి సవరణలు చేయటాన్ని బరితెగించిన చర్యగా పేర్కొన్నారు. ఎవరికివారు విడివిడిగా పోరాటం చేయటం కాకుండా ఆదివాసీలు, కార్మికులు, రైతులు కలిసికట్టుగా పోరాటం చేయాలన్నారు. ఎఐకెఎంకెఎస్ కో కన్వీనర్ ఝాన్సీ మాట్లాడుతూ 15 సంవత్సరాల కాలంలో ఏడు లక్షలా 50 వేల ఎకరాల అటవీ భూములను అటవీయేతర కార్యక్రమాలకు పాలకులు కేటాయించారని, 9 లక్షల ఎకరాల అటవీ భూములు దురాక్రమణకు గురయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ఎఎఫ్‌టియు న్యూ రాష్ట్ర కార్యదర్శి జై.కిషోర్ బాబు, రాష్ట్ర సహాయ కార్యదర్శి గణేష్ పాండా, కొండమదులు సర్పంచ్ వేట్ల విజయ, ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు కొంచెం రామారావు పాల్గొన్నారు.

అటవీ సంరక్షణ చట్ట సవరణ రద్దుకై ఉద్యమిద్దాం

కేంద్ర ప్రభుత్వం ఇటీవల చేసిన అటవీ సంరక్షణ చట్ట సవరణను రద్దు చేయాలని ప్రముఖ పర్యావరణ ఉద్యమ నాయకులు ప్రఫుల్ల సమంత రాయ్ (ఒడిశా) డిమాండ్ చేశారు. రెండు రోజులపాటు డాక్టర్ బిడి.శర్మ ప్రాంగణం (సుబ్బలక్ష్మి కళ్యాణ మండపం)లో ఎఐకెఎంకెఎస్ ఆధ్వర్యంలో జరిగే అఖిలభారత ఆదివాసీ సదస్సులో మంగళవారం ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. అటవీ ప్రాంతాల్లోని విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్లు, బహుళ జాతి కంపెనీలు కొల్లగొట్టేందుకు వీలుగా కేంద్ర పాలకులు ఇటీవల అటవీ చట్టంలో సవరణలు చేశారన్నారు. 1996, 2004 సంవత్సరాల నాటి చట్టాలకు కూడా పాలకులు తూట్లు పొడిచి ఆదివాసుల హక్కులను కాలరాసారన్నారు. ప్రారంభ సభలో ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ఎఐకెఎంకెఎస్ (బీహార్) నేత అశోక్ బైతా, ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు, ఉద్యమకారులు అజయ్ కుమార్, డి ఆదినారాయణ తదితరులు సౌహార్ద్ర సందేశాలిచ్చారు.

శరవేగంగా విశాఖ అభివృద్ధి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దేశంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో విశాఖ ఒకటని నీతి ఆయోగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బివిఆర్.సుబ్రమణ్యం అన్నారు. మంగళవారం ఉదయం సిరిపురంలోని విఎంఆర్‌డిఎ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నీతి ఆయోగ్ సమావేశంలో జివిఎంసి, విఎంఆర్‌డిఎ, పరిశ్రమల శాఖ అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీతి ఆయోగ్ పైలెట్ సిటీలుగా ముంబయి, సూరత్, విశాఖపట్నం, వారణాసిలను గుర్తించిందన్నారు. విశాఖ జిల్లాలో సహజ వనరులతో పాటు రైల్వే, పోర్టు కనెక్టవిటీ అభివృద్ధికి దోహదపడిందన్నారు. ఈ సందర్భంగా విజన్ ఫర్ ఆంధ్రప్రదేశ్, సిటీ డెవలప్‌మెంట్ ప్లానింగ్‌పై పలు విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ విశాఖ జిల్లా అభివృద్ధి ప్రణాళికలపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. కోస్టల్ సిటీ, సర్వీసు సెక్టార్, టూరిజం, సిటీ ప్లానింగ్, యుసిడి, ఎడ్యుకేషన్, పబ్లిక్ హెల్త్, ఈ గవర్నెన్స్ తదితర అంశాలపై సాధించిన ప్రగతిని వివరించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు ద్వారా బీచ్ రోడ్డులో సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలు అమర్చామన్నారు.

IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S.No. 1710 / 2022
Between:
Canara Bank rep by its Manager, Marripalem, Visakhapatnam ... Plaintiff
And:
M/s. Hare Srinivasa Agencies, Rep.its proprietor V.Arun Kumar, Visakhapatnam and another ... Defendants
NOTICE TO THE DEFENDANTS 1 AND 2
1st Defendant:
Hare Srinivasa Agencies rep. by its proprietor, Vooda Arun Kumar, S/o Ramu, Hindu, aged about 35 years, situated at D No. 38-40-57, Maharani Street, Marripalem, Visakhapatnam-530002.
2nd Defendant:
Vooda Arun Kumar, S/o Ramu, Hindu, aged about 35 years, residing at D No. 36-46, Ramaraopeta, Narsipatnam Post, Visakhapatnam.
Please take notice that the Plaintiff Bank filed the above suit against the defendants for recovery of the amount due to the Bank from the Defendants and other incidental reliefs etc. In this regard, the Hon'ble Court was pleased to order notice to you through this publication notice by way of substituted service; the defendants are requested to attend before the Hon'ble Court at **10.30 a.m on 11-10-2023** either in person or through an Advocate with all your defenses and documents, failing which the matter will be decided exparte.
By the order of the Court
D.K.V.V.S.ASHWANI KUMAR
Advocate
Opposite Judge Court
Visakhapatnam
Visakhapatnam Date 12-09-2023 Cell:9032033945

IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM
M.O.P.531/2022
Between:
Boddapu Santha & others ...Petitioners
And:
Ravi Shankar Rajak & 2 others ...Respondents
NOTICE
To,
R-1: Ravi Shankar Rajak, S/o. Pooranlal Rajak, Hindu, aged 46 years, R/at Ward No.9, Nagar Palika Parisad, Makroniya Muhal, Sagar, Madyapradesh State.
R-2: Ahmadabad Road Lines Private Limited, Rep. by its Proprietor Landra banur Road section108, Mohali, S.A.S. Nagar, Sahibzada ajil Singh Nagar, Punjab State-140307.
Please take notice that the above named petitioners herein has filed the above M.O.P. against you and other respondents claiming compensation and the matter stands posted to **08-11-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **08-11-2023 at 10:30 A.M.** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
B. RAMA GOPALA RAJU, CH. GEETHA, Advocates
Narsipatnam, Anakapalli District.

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM
M.O.P.139/2022
Between:
Esarapu Ramana & others ...Petitioners
And:
Reddi Raju Babu & 2 others ...Respondents
NOTICE
To,
R-1: Reddi Raju Babu, S/o. Gangaraju, Hindu, aged 38 years, R/at Subhadrayyapalem Village, Makavarapalem Mandal, Visakhapatnam District.
Please take notice that the above named petitioners herein has filed the above M.O.P. against you and other respondents claiming compensation and the matter stands posted to **18-10-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **18-10-2023 at 10:30 A.M.** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
B. RAMA GOPALA RAJU, CH. GEETHA, Advocates
Narsipatnam, Anakapalli District.

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 1358/2022
Between:
INDIAN BANK, Seethammapeta Branch, Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff
And:
P. Nagamani ...Defendant
SUMMONS
To,
The Defendant :
P. NAGAMANI, W/o. Not Known, Hindu, R/at D.No.50-12-9, Seethammapeta, Visakhapatnam-530016.
Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **04-10-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **04-10-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
G. LAKSHMI RAMBABU, S. VARALAKSHMI
Advocates, Visakhapatnam.

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి (ఫ్యామిలీ కోర్టు), ఏలూరు
FCOP No. 158/2022
Between:
కిలపర్తి బిందు సునీత @ శనపతి బిందు సునీత **-పిటిషనర్**
మరియు
కిలపర్తి సందర్స్ **-రెస్పాండెంటు**
పిటిషనర్ దాఖలు చేసిన పబ్లికేషన్
పై నెంబరు గ్రంధములో రెస్పాండెంటు అయిన కిలపర్తి సందర్స్, S/o. మహేశ్వరరావు, సాఫ్ట్‌వేర్ ఇంజనీరు, డోర్ నెంబర్ 35-6-13/4, శివశంకర్ నగర్, క్రిష్ణమందిర్ దగ్గర, ఇసుకతోట వెనుక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంటుకు **ది. 10-10-2023వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టులో వాయిదా అయి వున్నది. సదరు రెస్పాండెంటు స్వయంగా గానీ, లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవచ్చును. లేనియెడల సదరు పిటీషన్ పరోక్షముగా తీర్మానము చేయుదురని ఇందు మూలంగా తెలియపర్చుడమైనది. సదరు పై గ్రంధము వాయిదా తేదీ 10-10-2023.
ఆల్తి శ్రీనివాస్
అడ్వకేట్ & స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఏలూరు
ఏలూరు
ది.8-9-2023 సెల్: 9490998949

మహారాజశ్రీ ఏలూరు ఫ్యామిలీ కోర్టు / 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, ఏలూరు
ఐ.ఎ. నెం. 1216/2023
ఎఫ్.సి.ఒ.పి. నెం. 199/2022
బిట్వీన్:
శ్రీమతి బొట్టా @ తారు ప్రశాంతి **-పిటిషనర్**
మరియు
శ్రీ బొట్టా సింహగిరి **-రెస్పాండెంటు**
శ్రీ బొట్టా సింహగిరి, S/o. అమరనాధ్, పురుషుడు, హిందూ, వయస్సు 48 సం॥లు, ప్రైవేటు ఉద్యోగి, డోర్ నెం. 15-16-11, శ్రీరంగపురము, మహారాణిపేట, విశాఖపట్నం.
పై నెంబరు గ్రంధములో వాది గారు శ్రీ కోర్టు వారి ద్వారా మిమ్ములను కోర్టు వారి ఎదుట హాజరు కావాలని పలుమార్లు కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినప్పటికినీ మీరు కోర్టు నోటీసులు తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు అనిన్నీ, కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 3-10-2023వ తేదీ నాటికి వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేని యెడల పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
శ్రీ జి.విజయరాజు, న్యాయవాది
ఏలూరు, సెల్:7981740807
శ్రీ కె.జె.కెనడీ, న్యాయవాది
తాడేపల్లిగూడెం, సెల్: 9440188079

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 1359/2022
Between:
INDIAN BANK, Seethammapeta Branch, Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff
And:
Upadhyula Phani Kumar ...Defendant
SUMMONS
To, **The Defendant:**
UPADHYULA PHANI KUMAR, S/o. Not known, Hindu, R/at D.No.12-10-25, Vedulavari Street, Anakapalli-531001 and also at C/o. B. Sreenubabu, D.No. 22-73-26/4, Near Town Hall Road, Seetharamaswamy Temple Street, Visakhapatnam-530001.
Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **13-10-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **13-10-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
G. LAKSHMI RAMBABU, S. VARALAKSHMI
Advocates, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 1354/2022
Between:
INDIAN BANK, Seethammapeta Branch, Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff
And:
Upadhyula Phani Kumar ...Defendant
SUMMONS
To,
The Defendant:
UPADHYULA PHANI KUMAR, S/o. Not known, Hindu, R/at D.No.12-10-25, Vedulavari Street, Anakapalli-531001 and also at C/o. B. Sreenubabu, D.No. 22-73-26/4, Near Town Hall Road, Seetharamaswamy Temple Street, Visakhapatnam-530001.
Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **03-10-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **03-10-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
G. LAKSHMI RAMBABU, S. VARALAKSHMI
Advocates, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A.422/2022 in O.S.352/2014
Between:
Smt. Kandregula Satyavathi and 5 others ...Petitioners/Plaintiffs
And:
1) Vadaboyina Nookaraju (died)
2) Smt. Bukka Nagamani and 7 others ...Respondents/Defendants
NOTICE
To,
10th Defendant (Proposed):
R-10:Smt.Chintakula Venkata Lakshmi, D/o. Vadaboyina Nooka Raju (late), W/o. Satti Babu, R/at D.No.1-20, Gopalapatnam Village, Payakaraopeta Mandal, now Anakapalli District.
Please take notice that the above numbered suit has instituted by the above named plaintiffs against the defendants for partition of the suit schedule properties, during the pendency of the suit, 1st defendant Vadaboyina Nooka Raju died, you being a one of the legal heir of the 1st Defendant, proposed to added as one of the defendant in the above numbered proceedings and the matter stands posted to **15-09-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **15-09-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
KATTA JAGANNADHAM, J.P. RANGA, V. SRIDHAR & S. KRISHNA SEKHAR
Advocates, Visakhapatnam

జగన్‌ది నీచమైన పాలన : అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి -యంత్రాంగం

కలెక్టరేట్ : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి వంటి నీచమైన పాలన చరిత్రలో లేదని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు విమర్శించారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో పార్టీ భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాల రూపకల్పన నిమిత్తం మంగళవారం విశాఖ నగరంలోని పార్టీ కార్యాలయంలో ఉమ్మడి విశాఖ జిల్లా ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జగన్ జైలుపక్షి అని, చంద్రబాబుని కూడా అలా పిలిపించాలని చూస్తున్నాడని ఆరోపించారు. వ్యవస్థలన్నింటినీ మేనేజ్ చేసి జగన్ లండన్ వెళ్లిపోయి చంద్రబాబుని అరెస్ట్ చేసి జైలుకు పంపించాడన్నారు. అఖరికి జ్యుడీషియర్‌ని కూడా మేనేజ్ చేసేడనిపిస్తోందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ అనేది చంద్రబాబు తీసుకున్న నిర్ణయం కాదన్నారు. గుజరాత్‌లో సక్సెస్ అయ్యిందని ఆ ప్రాజెక్టును ఇక్కడకు తేవాలని చంద్రబాబు భావించారన్నారు. చంద్రబాబు చాప్టర్ క్లోజ్ అని సజ్జల రామకృష్ణారెడ్డి అంటున్నారని, ఎలా చెప్పడానికి ఆయనెవరని అయ్యన్న మండిపడ్డారు. జగన్ మళ్లీ గెలిస్తే రాష్ట్ర భవిష్యత్తు అంధకారమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, పార్టీ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

వైసిపి అరాచకాలపై పోరాటం

గాజువాక : వైసిపి అరాచకాలపై రెట్టింపు ఉత్సాహంతో పోరాటం చేయాలని తెలుగుదేశం పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గాజువాక పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాజకీయ కక్షతో చంద్రబాబును జైల్లో పెట్టారన్నారు. కార్యకర్తలు ఢీలా పడాల్సిన అవసరం లేదని, భవిష్యత్తులో వైసిపి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని చెప్పారు. చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు పెట్టారన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు బలిగ నాయుడు, శ్రీనివాస్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

'చంద్రబాబు అరెస్టులో కుట్ర లేదు'

ప్రజాశక్తి -యంత్రాంగం

మధురవాడ : చంద్రబాబు అరెస్టులో ప్రభుత్వ కుట్ర ఉందని అనడంలో అర్థం లేదని, రూ.371 కోట్ల ప్రజాధనం దుర్వినియోగంలో సాక్ష్యాధారాలు ఉండటం వల్లనే జైలు పాలయ్యారని వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు అన్నారు. మంగళవారం వైసిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చట్టం ఎవరికీ అతీతం కాదన్నారు. బాబు చేసిన నేరాలపై సమాధానం చెప్పకుండా ప్రభుత్వాన్ని తప్పుపట్టడం, విమర్శించడం సరికాదన్నారు. ఆర్థిక నేరంలో చంద్రబాబును అరెస్టు చేస్తే అన్యాయమంటూ పలు పార్టీలు ఆందోళనకు దిగడం హాస్యాస్పదమన్నారు.

సీతమ్మధార : చంద్రబాబు అరెస్ట్ ప్రభుత్వ కక్ష సాధింపు కాదని రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ పేర్కొన్నారు. అక్కయ్యపాలెం లలితానగర్‌లోని తన నివాసంలో మంగళవారం మీడియాతో మాట్లాడారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం ఎన్‌టి రామారావు పెట్టిన టిడిపిని భ్రష్టు పట్టించిన ఘనత చంద్రబాబుదేనన్నారు.

ఏయులో యానిమల్ హౌస్ ఏర్పాటు

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో శాస్త్రీయ పరిశోధనలకు ఉపయుక్తంగా యానిమల్ హౌస్ ఏర్పాటు కానుంది. దీనికి సంబంధించి ఏయుతో హైదరాబాద్‌కి చెందిన రొడెంటా బయోసర్వ్ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. మంగళవారం ఏయు వీసీ ఆచార్య పివిజిడి.ప్రసాదరెడ్డి సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో అవగాహన ఒప్పందంపై ఏయు రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, రొడెంటా బయోసర్వ్ సంస్థ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ కె.ఆనంద్‌కుమార్ సంతకాలు చేశారు. విశ్వవిద్యాలయంలో ఫార్మసీ, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, జువాలజీతో పాటు జీవశాస్త్ర కోర్సులను అభ్యసించే పీజీ, పిహెచ్‌డి విద్యార్థులకు ఉపయుక్తంగా దీనిని ఏర్పాటుచేస్తున్నారు. ఏయూలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎలిమెంట్ భవనానికి అనుసంధానంగా దీనిని ఏర్పాటు చేయనున్నారు. నెల రోజుల్లో ఈ కేంద్రం పూర్తిస్థాయిలో సేవలు ప్రారంభించనుంది. కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ వై.రాజేంద్రప్రసాద్, డీన్ కె.బసవయ్య, ఈశ్వరకుమార్, గిరిజాశంకర్, శైలజ, మురళీకృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన లేకుంటే ఆరోగ్యం : డాక్టర్ తేజస్విని

ప్రజాశక్తి- ఆనందపురం : విద్యార్థులు ఏ విషయాలపైనైనా ఆందోళన చెందకుండా ఉంటే ఆరోగ్యంగా ఉంటారని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎన్.తేజస్విని పేర్కొన్నారు. విశాఖపట్నం జిల్లా ఆసుపత్రులు కన్వీనర్ డాక్టర్ రమేష్ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ ఆత్మహత్య నిరోధక వారోత్సవాల్లో భాగంగా ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చిన్న చిన్న విషయాలకు ఆందోళన చెంది ఆత్మహత్యలకు పాల్పడకూడదన్నారు. ఏ సమస్య వచ్చినా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితుల మంచి సలహాతో, ఆత్మస్థైర్యంతో నడుచుకోవాలన్నారు. నేటి యువత చెడువ్యసనాలకు బానిసలుకావడం వల్ల ఆత్మహత్యలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ గంగునాయుడు, సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, ఉపాధ్యాయులు, హాస్పిటల్ సిబ్బంది, సోషల్‌వర్కర్ జి.సత్తిబాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ తేజస్విని

గిరిజన సంక్షేమ కార్యాలయాన్ని సందర్శించిన ఎస్‌టి కమిషన్ చైర్మన్

రికార్డులు పరిశీలిస్తున్న డివిజి.శంకరరావు

ప్రజాశక్తి -మధురవాడ : రుషికొండలోని గిరిజన శిక్షణ, సంక్షేమ కార్యాలయాన్ని ఎస్‌టి కమిషన్ చైర్మన్ డివిజి.శంకరరావు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. కార్యాలయ కార్యక్రమాలను సమీక్షించారు. అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చిన్నబాబు వివరించారు. కార్యాలయంలో ఉన్న మ్యూజియం, లైబ్రరీని చైర్మన్ సందర్శించారు.

డెల్లాయిట్‌కు గీతం విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ ఆఖరి ఏడాదిలోకి ప్రవేశించిన విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు ప్రారంభమయ్యాయి. గత రెండు రోజులుగా డెల్లాయిట్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 43 మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు లభించినట్లు గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరక్టర్ వంశీకిరణ్ సోమయాజుల మంగళవారం వెల్లడించారు. విద్యార్థులను ఆన్‌లైన్ పరీక్ష, గ్రూప్ డిస్కసన్, వ్యక్తిగత ఇంటర్వ్యూ, హెచ్‌ఆర్.రౌండ్ ద్వారా సంస్థ ఎంపిక చేసుకుందన్నారు. డెల్లాయిట్ కంపెనీలో సిస్టమ్ ఇంజినీర్, బిజినెస్ సొల్యూషన్ ఎనలిస్ట్, క్వాలిటీ ఇంజినీర్, ఆటోమేషన్ ఇంజినీర్ ఉద్యోగాలకు ఈ ఎంపిక జరిగినట్లు డిప్యూటీ డైరక్టర్ ప్రవీణ్ సైవాల్ తెలిపారు. ఎంపికైన గీతం విద్యార్థులకు ఏడాదికి రూ.7.6 లక్షల వార్షిక వేతనం లభించనున్నదని పేర్కొన్నారు. ఆఖరి ఏడాది ఇంజినీరింగ్ తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు ఇంటి నుంచే ఈ ఉద్యోగ పరీక్షలకు హాజరయ్యేలా శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. మరికొన్ని సంస్థలు గీతం విద్యార్థులకు ఆన్‌లైన్‌లోనే ప్రాంగణ నియామకాలు ఈ నెలలో జరపడానికి ఆసక్తి కనబరిచాయని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం అభినందించారు.

డెల్లాయిట్‌కు ఎంపికైన గీతం విద్యార్థులు

నేరాలు ఘోరాలు

తీరంలో గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి - ఆరిలోవ : సాగరతీరం, సీతకొండ బీచ్ రాళ్ల మధ్యలో సుమారు 50 ఏళ్ల పురుషుని గుర్తుతెలియని మృతదేహాన్ని సోమవారం సాయంత్రం స్థానికులు గుర్తించారు. ఈ విషయాన్ని ఆరిలోవ పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని దుస్తుల్లో 101 నెంబరు గల ఒక లాడ్జి తాళం, తెలంగాణ నుంచి వచ్చిన బస్ టిక్కెట్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. గుర్తుతెలియని మృతదేహంగా పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని కెజిహెచ్ శవాగారంలో భద్రపరిచారు.

13 నుంచి మండల స్థాయి ఆటల పోటీలు

ప్రజాశక్తి-యంత్రాంగం

ఆనందపురం : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యాన ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు మండల స్థాయి ఆటల పోటీలు ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్, త్రోబాల్, టెన్నికాయిట్, యోగా, అట్లాంటిక్ పోటీలు అండర్ -14, అండర్ -17 విభాగాల్లో ఉంటాయని చెప్పారు. ఈ పోటీలలో 13న బాలురకు, 14న బాలికలకు, 15న బాల బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

తగరపువలస : చిట్టివలస జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో ఈ నెల 13,14 తేదీల్లో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు స్కూల్ గేమ్స్ మండల ఇంచార్జి సిహెచ్ వెంకటరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు వేర్వేరుగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్, బ్యాడ్మింటన్, బాల్‌బ్యాడ్మింటన్, యోగా, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. 13న బాలికలకు, 14న బాలురకు, 15న విద్యార్థులందరికీ అథ్లెటిక్స్ నిర్వహిస్తామని వివరించారు.

భూమి పూజ చేస్తున్న ఎంవివి సత్యనారాయణ, అక్కరమాని రోహిణి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 12వ వార్డు పరిధిలో పలు అభివృద్ధి పనులకు వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణితో కలిసి తూర్పు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఎంవివి.సత్యనారాయణ సోమవారం శంకుస్థాపన చేశారు. హెల్త్‌సిటీ సమీపంలో ఉన్న జివిఎంసి స్థలం చుట్టూ రూ.50 లక్షలతో ఫెన్సింగ్, స్థలంలో వాకింగ్ ట్రాక్, గేట్లు నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ స్థలంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు కృషిచేయనున్నట్లు చెప్పారు. పనులు రెండు నెలల్లో పూర్తిచేసి స్థానికులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కార్పొరేటర్ రోహిణి మాట్లాడుతూ, వార్డులో పలు అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సత్తి మందారెడ్డి, కన్నేటి సుబ్బారెడ్డి, పిఐ బాలరాజు, చొక్కర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలు : డిఇఒ చంద్రకళ

ప్రజాశక్తి -భీమునిపట్నం : చదువుతో పాటు క్రీడల్లో కూడా ఆసక్తి పెంచుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ విద్యార్థినులకు సూచించారు. పారిశ్రామికవేత్త భరత్ పుట్టినరోజు సందర్భంగా భీమిలి కెజిబివి విద్యార్థినులకు మంగళవారం క్యారమ్‌బోర్డు, టెన్నీ కాయిట్, చెస్‌బోర్డు, వాలీబాల్, సైకిళ్లు అందజేశారు. అతన్ని డిఇఒ అభినందిస్తూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిఇఒ మాట్లాడుతూ, క్రీడా పరికరాలను సద్వినియోగపర్చుకొని క్రీడల్లో మేటిగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాసరావు, జిసిడిఒ ఖలీషా బేగం, ప్రిన్సిపల్ గంగాకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యారమ్ బోర్డులతో విద్యార్థులు

16న సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి -యంత్రాంగం

గాజువాక : జివిఎంసి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 16వ తేదీన చేపట్టే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు అప్పారావు, గణేష్ పిలుపునిచ్చారు. గాజువాక సిఐటియు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జివిఎంసి అధికారులతో జరిగిన ఒప్పందాన్ని ఆగస్టు 31లోగా అమలు చేస్తామని చెప్పినా నేటికీ నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారని తెలిపారు. తప్పని పరిస్థితుల్లో నీటి సరఫరా, యుజిడి, వెటర్నరీ, మలేరియా, పారిశుధ్యం, ఎంఎస్ఎఫ్, క్లాప్ డ్రైవర్లతోపాటు అన్ని సెక్షన్ల కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులందరూ సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించినట్లు చెప్పారు. నగర ప్రజల సేవలకు అనుగుణంగా సిబ్బందిని పెంచాలని, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఒక ఎస్టాబ్లిష్మెంట్ ఏర్పాటుచేయాలని, 300 పోస్టుల అమ్మకాలపై దర్యాప్తు చేయాలన్న డిమాండ్లతో సమ్మెకు వెళ్తున్నట్లు చెప్పారు.

సమ్మెకు సిద్ధంకండి

కలెక్టరేట్ : సమస్యలను జివిఎంసి అధికారులు పరిష్కరించనందున తప్పని పరిస్థితుల్లో నీటి సరఫరా, యుజిడి, వెటర్నరీ, మలేరియా, పారిశుధ్యం, ఎంఎస్ఎఫ్, క్లాప్ డ్రైవర్లుతోపాటు అన్ని సెక్షన్ల కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులు ఈ నెల 16 నుంచి సమ్మెలోకి వెళ్లడానికి సిద్ధమయ్యారని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం బుచ్చిరాజుపాలెం 24వ బ్లాకు నీటి సరఫరా, యుజిడి కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి నాయుడు అధ్యక్షత వహించారు.

గాజువాక సమావేశంలో పాల్గొన్న కార్మికులు

విద్యార్థులకు బహుమతుల అందజేత

ప్రజాశక్తి-ఉక్కునగరం : ఉక్కునగరం విశాఖ విమల విద్యాలయంలో స్నేహ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎస్.సత్యనారాయణ ఆధ్వర్యాన మదర్ థెరిసా జయంతి సందర్భంగా 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీలకు సంబంధించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉక్కు జిఎం (మైన్స్) బి.రంగనాథ్ జ్యోతి ప్రజ్వలన చేయగా, డిజిఎం, అగనంపూడి సిడబ్ల్యుసి అధ్యక్షులు సిరికి ఉమామహేశ్వరరావు మదర్థెరిసా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏకపాత్రాభినయం, జాతీయ గీతాలు, జనరల్ నాలెడ్జ్, వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను అతిథులు అందజేశారు. 25 సంవత్సరాల నుంచి మదర్థెరిసా జయంతి ఉత్సవాలను సొంత ఖర్చుతో విశాఖ విమల విద్యాలయంలో చేస్తున్న స్నేహ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎస్.సత్యనారాయణను స్కూలు ప్రిన్సిపల్, సిబ్బంది సన్మానించారు. విశాఖ విమల విద్యాలయ ప్రిన్సిపల్ సిస్టర్ లాన్సీ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్టీల్ప్లాంట్ సంఘం నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ అరుణ, స్కూల్ స్టాఫ్ కార్యదర్శి డి.మధుసూదనరావు, ఉపాధ్యాయులు రవి, దేవదాసు, మురళి, విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలి

ప్రజాశక్తి-పెందుర్తి : పెందుర్తి నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషిచేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య (ఎఐఎస్ఎఫ్) విశాఖపట్నం జిల్లా ప్రధాన కార్యదర్శి యు.నాగరాజు డిమాండ్చేశారు. అఖిల భారత విద్యార్థి సమైక్య పెందుర్తి నియోజకవర్గ మహాసభ పెందుర్తిలోని ప్రెస్ క్లబ్లో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా మండలానికి డిగ్రీ కళాశాల ఏర్పాటుచేస్తామని గతంలో హామీ ఇచ్చారని, కానీ అమలుకు నోచుకోలేదని తెలిపారు. పెందుర్తి మండల కేంద్రంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్చేశారు. అధ్యక్షులు ఎస్.శ్రీను మాట్లాడుతూ, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను కుట్రపూరితంగానే ప్రభుత్వం దూరం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని చెబుతున్న జగన్మోహన్రెడ్డి నేటికీ ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయలేదన్నారు. అనంతరం విద్యార్థి సమస్యల పరిష్కారానికి కార్యాచరణచేస్తూ పెందుర్తి నియోజకవర్గం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జి.మార్త, ప్రధాన కార్యదర్శిగా కొల్లి జయవర్ధన్, 9 మంది కౌన్సిల్సభ్యులు, ఐదుగురు కార్యవర్గ సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు.

పలుచోట్ల గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి -యంత్రాంగం

గోపాలపట్నం : జివిఎంసి 89వ వార్డు పరిధి నాగేంద్ర కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్కుమార్, పార్టీ వార్డు అధ్యక్షుడు అయితంశెట్టి రేణుక, గోపాలకృష్ణ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. స్థానిక సమస్యలనడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల బ్రోచర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్కుమార్ మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా తన వంతు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి కో-ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ల పైడిరాజు, క్లస్టర్ ఇన్ఛార్జి జి.మురళీకృష్ణ, మల్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీతమ్మధార : జివిఎంసి 49వ వార్డు పరిధి మురళీనగర్-3 సచివాలయం పరిధి సెక్టార్ 3, 4, 8 ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు, వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావుతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల సమస్యలడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పేదల పక్షపాతి అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి ప్రతి పేదవాడికీ అందేలా పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, యాత కార్పొరేషన్ చైర్పర్సన్ పిల్లి సుజాత, వైసిపి నాయకులు కిరణ్రాజు, నీలిరవి, అమర్రెడ్డి, ఎన్.రవికుమార్, ఢిల్లీరావు, ఎస్.చంద్రశేఖర్, ఆదిరెడ్డి శ్రీను, శకుంతల, సరస్వతి మంగ, ప్రశాంతి, ఎస్.శ్రీను, మున్న, శివరాంప్రసాద్, శంకర్, రమేష్, చైతన్య, షేక్ బాబ్జి, కె.చిన్నా, గాలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల బ్రోచర్ను అందిస్తున్న కెకె.రాజు

ఎస్సి, ఎస్టి అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

ఆదివాసీ పార్కు సుందరీకరణకు ఒత్తిడి

ప్రజాశక్తి-ఉక్కునగరం : ఉక్కునగరంలోని ఆదివాసి పార్కు, ఏకలవ్య పార్కులను యుద్ధ ప్రాతిపదికన సుందరీకరణ చేసేందుకు యాజమాన్యంపై ఒత్తిడి తేనున్నట్లు సభ్యులకు ఎస్సి, ఎస్టి అసోసియేషన్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. సెక్టార్-1లోని స్టీల్ క్లబ్లో ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ 11వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గత సంవత్సర కాలంలో ఎగ్జిక్యూటివ్ బాడీ చేసిన కార్యక్రమాలు గురించి సభ్యులకు వివరించారు. స్టీల్ప్లాంట్ ఒప్పంద కార్మికుల నియామకాల్లో ఎస్సీ, ఎస్టీల ప్రాతినిధ్యం కోసం యాజమాన్యంతో మాట్లాడి చేస్తామన్నారు. ఉక్కునగరంలో నిర్మాణంలో ఉన్న బుద్ధవిహార్ను పూర్తి చేసేందుకు అసోసియేషన్ తరపున సహాయ సహకారాలు అందించేందుకు, రిటైర్మెంట్ స్కీం ప్రకారం సభ్యులు నుంచి రికవరీ చేస్తున్న రూ.5 ను రూ.10కి పెంచేందుకు, సభ్యత్వాన్ని ప్రస్తుతం ఉన్న రూ.20 నుంచి రూ.30కి పెంచేందుకు సర్వసభ్య సమావేశంలో సభ్యులు ముందు చర్చకు ప్రవేశపెట్టారు. తర్వాత సభ్యులందరూ సలహాలు సూచనలిచ్చారు. చివరిగా సభ్యత్వం, రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీమును పెంచేందుకు, బుద్ధవిహార్ నిర్మాణం పూర్తి చేయుటకు నాన్ ఎగ్జిక్యూటివ్స్ రూ.300, ఎగ్జిక్యూటివ్స్ రూ. 500 ఇచ్చేందుకు సర్వసభ్య సమావేశం తీర్మానించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు. స్టీల్ప్లాంట్ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు తౌడన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బయ్యే మల్లయ్య నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ప్లాంట్ బుద్ధ విహార్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కాపాడే, డాక్టర్ పరమట సత్యనారాయణ, ఎల్వి.రమణ, ఎస్.సత్యనారాయణ, కెవి.రత్నం, మోహన్బాబు, పుల్లారావు, గణేష్, ఫణీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించండి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసిలో పెండింగులో ఉన్న బిల్లులు, ఇఎండి, ఎఫ్ఎస్డి, ఎఎస్డి చెల్లింపులు త్వరగా జరపాలని జివిఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మను కోరారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మంగళవారం ఉదయం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. కమిషనర్ను కలిసిన వారిలో చైర్మన్ రొంగలి జగన్నాథం, అధ్యక్షులు గొంప చంద్రమౌళి, కార్యదర్శి రంధి సాధూరావు, ఉపాధ్యక్షులు పి.వి.రాజు, పిఎస్.ప్రసాద్, బి.రామానాయుడు, ఎం.సంజీవరెడ్డి, సలహాదారు వైఐవి.ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి అల్లు గోవిందరావు, సహాయ కార్యదర్శులు పిల్లా సూరిబాబు, రాజాన రాంబాబు, గణేష్, సభ్యులు రవికుమార్తో పాటు పలువురు కాంట్రాక్టర్లు ఉన్నారు.

జివిఎంసి కమిషనర్తో మాట్లాడుతున్న కాంట్రాక్టర్లు

రీసెర్చ్ ప్రాజెక్టు రిపోర్టుల విడుదల

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయం మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యాన నిర్వహించిన నాలుగు పరిశోధన ప్రాజెక్టుల రిపోర్టులను వీసీ ఆచార్య పివిజిడి.ప్రసాదరెడ్డి మంగళవారం తన కార్యాలయంలో విడుదల చేశారు. యుజిసి సహకారంతో మహిళలపై జరిపిన అధ్యయన ప్రాజెక్టుల రిపోర్టులను విడుదలచేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉష, సిబ్బంది డాక్టర్ టి.సాంబశివరావు, డాక్టర్ కె.రవికుమార్, బిజె.కిరణ్ప్రసాద్, సిహెచ్.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులకు సహనమే ఆయుధం

ప్రజాశక్తి-విశాఖపట్నం: యువతను తీర్చిదిద్దడంలో అధ్యాపకునికి సహనమే అతిపెద్ద ఆయుధంగా నిలుస్తుందని ఎయు రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. మంగళవారం ఎయు హెచ్ఆర్డిసి కేంద్రంలో నిర్వహిస్తున్న పర్యావరణ శాస్త్రంపై పునశ్చరణ తరగతులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య సమత మాట్లాడుతూ, ఇక్కడ నేర్చుకున్న నూతన జ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. సృజనాత్మకత, సహనం, కమ్యూనికేషన్ స్కిల్స్, కాల నిర్వహణ, కాలానుగుణంగా మార్పులను ఆకళింపు చేసుకోవడం వంటివి అలవాటు చేసుకోవాలన్నారు. పర్యావరణ మార్పులు పెను సవాళ్లను విసురుతున్నాయన్నారు. ఊహించని విధంగా వరదలు రావడం, ప్రత్యామ్నాయ ఇంధనాలను అన్వేషించడం ఎంతో అవసరమన్నారు. వాయు కాలుష్యం కారణంగా లక్షలాదిమంది ఏటా మృత్యువాత పడుతున్నారని తెలిపారు. అనేక పర్యావరణ సంబంధ సమస్యలకు పరిష్కారాలను చూపే దిశగా ఆచార్యులు కృషి చేయాలన్నారు.

ఎయు హెచ్ఆర్డిసి కేంద్ర సంచాలకులు ఆచార్య టి.వెంకటకృష్ణ మాట్లాడుతూ, విభిన్న జీవులతో సమన్వయం చేసుకుంటూ సాగడం మానవ జీవన విధానమన్నారు. వైవిధ్య అంశాలు, శాస్త్రాల సమ్మేళనంగా పర్యావరణ శాస్త్రం నిలుస్తుందన్నారు. సహజ వనరుల సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ, పర్యావరణ మార్పులపై అవగాహన, విపత్తులు, వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంచుకోవాలన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య ఇ.ఉదయభాస్కర రెడ్డి, ఆచార్య ఎస్ఎడి పాల్ తదితరులు పాల్గొన్నారు.

బుడగ జంగాల కాలనీకి రోడ్డు నిర్మించాలి

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం పంచాయతీ పరిధిలో ఉన్న బుడగ జంగాల కాలనీకి రోడ్డు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఆనందపురం జగనన్న కాలనీ వరకు రోడ్డు వేసి సుమారు అర కిలోమీటర్ దూరంలో ఉన్న బుడగ జంగాల కాలనీకి రోడ్డు వేయలేదని గ్రామస్తులు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.విశ్వనాథన్కు ఇటీవల జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈ కాలనీలో సుమారు 100 కుటుంబాలకు పైగా జీవనం సాగిస్తున్నాయి. కాలనీ కొండప్రాంతంలో ఉండడంతో చిన్నపాటి వర్షం పడినా రాళ్లు తేలుతుండటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. సిసి రోడ్డుగా వేయాలని కాలనీ ప్రెసిడెంట్ అప్పలస్వామి, నాగరాజు, గౌరీశ్వరరావు, అప్పారావు, వెంకట్, సంతోష్, బంగారి, గ్రామస్తులు కోరుతున్నారు.

రేషన్ డిపోల ద్వారా 14 రకాల సరుకులివ్వాలి

ప్రజాశక్తి -అనకాపల్లి

చౌక డిపోల ద్వారా గతంలో ఇచ్చినట్లే 14 రకాల సరుకులను ప్రజలకు ప్రభుత్వం అందించాలని ఐద్వా జిల్లా అధ్యక్షులు పి.మాణిక్యం, నాయకులు జి.సుభాషిని డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో మంగళవారం అనకాపల్లి నర్సింగరావుపేట ఏరియా మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటున్న నేపథ్యంలో చౌక డిపోల ద్వారా పేదలకు సరుకులు అందించాలని కోరారు. నిత్యావసర వస్తువుల ధరలు, వంటగ్యాస్, విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఆర్.లక్ష్మి, జి.వరలక్ష్మి, బి.మణి, ఎల్ లక్ష్మి, విజయలక్ష్మి, ఎం రాజేశ్వరి, ఎం దివ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలతో మాట్లాడుతున్న ఐద్వా నాయకులు మాణిక్యం, సుభాషిణి

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి- కశింకోట : పోషకాహారంపై అవగాహన కల్పిండానికి మండలంలో అచ్చెర్ల గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అచ్చర్ల సర్పంచ్ నిమ్మదల సోమేశ్వరరావు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం ఇస్తున్న సంపూర్ణ పోషకాహారం కిట్లును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుచరిత, ఆదిలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు కమల, నాగసత్యవతి, నాగమణి, లలితా పాల్గొన్నారు.

బురదగా ఉన్న ఉప్పరగూడెం నుండి రావికమతం వెళ్లే రహదారి

రోడ్డంతా బురదమయం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని ఉప్పరగూడెం, పెద్దమదినా, గున్నెంపూడి మీదుగా రావికమతం వెళ్లే రోడ్డు బురదమయంగా మారింది. ఈ రోడ్డు అభివద్ధికి ఇటీవల పనులు ప్రారంభించారు. రోడ్డుకు ఇరువైపులా జేసీబీతో మట్టిని తవ్వి అంచులు కట్టారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు, గతంలో రోడ్లపై ఉన్న పెద్ద, పెద్ద గుంతల్లోకి మట్టి చేరి బురదమయంగా మారింది. వాహనాల రాకపోకలకు ఏమాత్రం అనుకూలంగా లేదు. వాహనదారుడు ఏమాత్రం అజాగ్రత్తపడిన వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ రోడ్డుపై నుండి ప్రతిరోజూ వందలాది వాహనాలు ప్రయాణాలు సాగిస్తూ ఉంటాయి. రావికమతం, పిల్లవానిపాలెం, గున్నెంపూడి తదితర గ్రామాలకు చెందిన వారు ప్రతి రోజు అనకాపల్లి భవన నిర్మాణ పనులకు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ రోడ్డుపై గల గుంతల్లో పలు వాహనాల ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గాంధీ జయంతి సందర్భంగా వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి-అనకాపల్లి : గాంధీ జయంతి సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యాన వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎన్‌వైకె యూత్ కో-ఆర్డినేటర్ ఉమామహేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'గాంధీస్ గ్లోబల్ ఇంపాక్ట్ రివిలెన్స్ ఆఫ్ గాంధీయన్ అండ్ థాట్ ఇన్ టుడేస్ వరల్డ్' అనే అంశంపై మూడు నిమిషాలకు మించకుండా హిందీ లేదా ఇంగ్లీష్‌లో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 2013 అక్టోబర్ 1 నాటికి 18 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి, స్థానిక జిల్లా (విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల) వాస్తవ్యులై వారు అర్హులని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు, అక్కడ ఎంపికైన వారు 2023 అక్టోబర్ 2న న్యూడిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో పాల్గొంటారన్నారు. ఇందులో ప్రధాని నరేంద్ర మోడీ విజేతలతో కలిసి పాలుపంచుకుంటారని తెలిపారు. ఈ నెల 15న శుక్రవారం) ఉదయం 9 గంటలకు ఆదిత్య బిజినెస్ స్కూల్, క్యూఎంబి చర్చి పక్కన, రేసపువాని పాలెం విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమంలో యువతీ యువకులు పాల్గొనాలని కోరారు.

2 నుంచి 'ఆడుదాం ఆంధ్రా' క్రీడోత్సవాలు

ప్రజాశక్తి - యలమంచిలి : అక్టోబరు 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పేరుతో క్రీడోత్సవాలు నిర్వహిస్తుందని ఎంపిడిఒ కె.అప్పలనాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ వార్డు సచివాలయ పరిధిల్లోని 17 ఏళ్లు నిండిన యువతీ యువకులంతా పాల్గొనవచ్చునని పేర్కొన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి మొదలైన 5 స్థాయిల్లో పోటీలు జరుగుతాయన్నారు. పురుషులు, మహిళలు జట్లకు వేరు వేరుగా బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, క్రికెట్ క్రీడలతో పాటు 3కె మారథాన్, యోగా కూడా ఉంటాయని పేర్కొన్నారు. విజేతలకు సర్టిఫికేట్లతో పాటు క్యాష్ ప్రైజలు కూడా ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఆసక్తి గల క్రీడా కారులు తమ పరిధిలోని సచివాలయాల్లో ముందుగా పేరు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో
దిన దినదినాభివృద్ధి చెందుతూ
43వ వసంతంలోకి అడుగిడిన
శుభసందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలతో...
ప్రజాశక్తి
శ్రేయోభిలాషి
sub
నర్సీపట్నం మండలం, అనకాపల్లి జిల్లా.

అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో
43వ వసంతంలోకి అడుగిడిన
ప్రజాశక్తి దినపత్రికకు
హృదయపూర్వక శుభాకాంక్షలు
V.V.RAJENDRA PRASAD
M.sc, M.Ed, M.Phil
Principal of A.P.R. School
పెదబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో ప్రతి అక్షరం-ప్రజల పక్షం
అనే నినాదంతో 43వ వసంతంలోకి అడుగిడిన
ప్రజాశక్తి దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు
తహశీల్దార్ వారి కార్యాలయం
గ్రామ రెవెన్యూ అధికారులు
మరియు సిబ్బంది
నాతవరం మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సమాజ శ్రేయస్సు కోసం.. సమకాలీన సమస్యల పరిష్కారం కోసం
అక్షర సమరం సాగిస్తున్న... ప్రజల ప్రతీక ప్రజాశక్తి దినపత్రిక..
ప్రగతి ప్రధాన సాగాలి.. ప్రజలకు బాసట కావాలి. పత్రికలో పనిచేస్తున్న
జర్నలిస్టు సోదరులకు, మరియు ప్రజాశక్తి దినపత్రికకు
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
కె.కిరణ్ సాఫ్ట్‌వేర్ ఎంప్లాయీ
కె.లావణ్య హైదరాబాద్

అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో ప్రతి అక్షరం-ప్రజల పక్షం
అనే నినాదంతో 43వ వసంతంలోకి అడుగిడిన
ప్రజాశక్తి దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు
బి.సరోజిని
వ్యవసాయాధికారిణి, కోటవురట్ల
ఎన్.కుమార్‌రాజా
డివిజనల్ ఇంజనీరు PRI (PAU)
కోటవురట్ల మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో
43వ వసంతంలోకి అడుగిడిన
ప్రజాశక్తి దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు
మండల వ్యవసాయశాఖ
కార్యాలయం మరియు సిబ్బంది
యస్.రాయవరం మండలం, అనకాపల్లి జిల్లా.

మినీ గోకులం పేమెంట్లలో తేడాలపై ఫిర్యాదు

ప్రజాశక్తి- కె.కోటపాడు : మినీ గోకులం షెడ్ల నిర్మాణానికి సంబంధించిన పేమెంట్లలో తేడాలపై మండలంలోని చౌడువాడ గ్రామానికి చెందిన కొంత మంది రైతులు సోమవారం కలెక్టరేట్ స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మొదటి విడతలో ఇచ్చిన పేమెంటు రెండు ఆవుల షెడ్డు నిర్మాణం చేయగా రూ.29వేలు వారి అకౌంట్లో జమచేసి, రూ.54వేలు ఇచ్చినట్లు, 4 ఆవుల షెడ్ నిర్మాణం చేసిన రైతుకు రూ.64 వేలు పేమెంట్ ఇచ్చి, రూ.85వేలు ఇచ్చినట్లుగా అధికారులు చెబుతున్నారని గ్రామానికి చెందిన రాపేటి ప్రసాదు, శరగడము అచ్చం నాయుడు తెలిపారు. ఈ పేమెంట్ తేడాపై పశువర్ధక శాఖ అధికారులు, ఉపాధి హామీ అధికారులను సంప్రదించగా ఏ ఒక్కరూ తమకు సరైన సమాధానం చెప్పలేదన్నారు. త్వరలోనే తమకు పేమెంట్ విషయమై సరైన వివరణ ఇస్తామని స్పందనలో అధికారులు హామీ ఇచ్చారని వారు తెలిపారు.

వైసిపి ప్రభుత్వ పతనం ప్రారంభం

ప్రజాశక్తి-రాంబిల్లి : అచరాక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి పతనం ప్రారంభమైందని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, న్యాయవాది కశిరెడ్డి ప్రసాద్ అన్నారు. మండలంలోని కృష్ణంపాలెం టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ బీసీ నాయకులతో ప్రసాద్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వ్యవస్థలను అడ్డం పెట్టుకొని చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేయించారని, ఎన్ని కుతంత్రాలు పన్నినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకొస్తారని చెప్పారు. గత నాలుగున్నరేళ్ల రాక్షస పాలనతో విసుగు చెందిన ప్రజలు చంద్రబాబు పాలన కోసం ఎదురు చూస్తున్నారన్నారు. చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ చేస్తున్న పాదయాత్రలకు వస్తున్న స్పందనను చూసి ఓర్వలేక ఇలా తప్పుడు కేసులు పెట్టి కక్షసాధింపు చర్యలకు పూనుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

ఆగని అన్న క్యాంటీన్

ప్రజాశక్తి - యలమంచిలి : చంద్రబాబు అరెస్టయినా, పట్టణమంతా 144 సెక్షన్ విధించినా, బంద్ జరిగినా అన్నార్తుల ఆకలితీర్చే 'అన్న క్యాంటీన్' మాత్రం నిర్విఘ్నంగా కొనసాగుతోంది. మంగళవారానికి అన్న వితరణ కార్యక్రమం 228వ రోజుకు చేరింది. చిరు జల్లులు పడుతున్నా క్యాంటీన్ ఆగలేదు. రూ.5కే తిన్నంత భోజనం పెడుతున్నారు. ఎన్ఆర్ఐ మహిళావిభాగం వితరణతో కొనసాగుతోన్న 'అన్న క్యాంటీన్'ను ఎన్ని అడ్డంకులు ఎదురైనా కొనసాగిస్తామని నిర్వాహకులు చెబుతున్నారు. మధ్యాహ్న భోజనం రద్దయిన ప్రభుత్వ జూనియర్ కాలేజీకి దూర ప్రాంతం నుండి వచ్చే ఇంటర్ విద్యార్థులు ఈ క్యాంటీన్‌లో రూ.5కు భోజనం చేయడం విశేషం.

26 నుంచి వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-కె.కోటపాడు : విద్యార్థులకు మానవతా విలువలు, నైతిక విలువలపై అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో విద్యాశాఖ అనుమతితో సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యాన ఈ నెల 26, 27, 29 తేదీలలో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు శ్రీసత్యసాయి భజన మండళ్ల మండల కన్వీనరు కన్నూరు అప్పలనాయుడు తెలిపారు. వ్యాసరచన పోటీలకు సంబంధించి కరపత్రాలను సత్యసాయి సేవాసంస్థల విద్యా విభాగం మండల కన్వీనరు చిరికి రామారావుతో కలిసి మంగళవారం ఆయన మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు హైస్కూళ్లు, కాలేజీలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26న డిగ్రీ విద్యార్థులకు "మానవత్వం పెంపొందించు విద్యావశ్యకత", 27న ఇంటర్మీడియట్ విద్యార్థులకు "ప్రకృతియే ఉత్తమ గురువు", 29వ తేదీన 8, 9, 10 తరగతుల విద్యార్థులకు "ఆచార్యదేవోభవ" అంశంలపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండల, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో నిర్వహించనున్న పోటీలకు సంబంధించి అక్టోబర్ 15, 25, నవంబరు 5 తేదీలలో ఫలితాలు ప్రకటించి, విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేస్తామని తెలిపారు.

జనవరి 5 నాటికి ఓటర్ల జాబితా సిద్ధం

ప్రజాశక్తి- సబ్బవరం : వచ్చే ఏడాది జనవరి 5 నాటికి పూర్తి స్థాయిలో ఓటర్ల జాబితా సిద్ధమవుతుందని అనకాపల్లి ఆర్డీఓ చిన్నికృష్ణ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో అన్ని బూత్‌ల్లో ఓటర్ల వెరిఫికేషన్ జరుగుతుందన్నారు. అక్టోబర్ 17 నాటికి డ్రాఫ్టింగ్ ఓటర్ల జాబితా సిద్ధం చేసి, సచివాలయాలు, తహసీల్దార్ కార్యాలయాల్లో ఉంచుతామన్నారు. అందులో ఏమైనా తప్పులుంటే నెల రోజుల్లో సరిచేసుకునే వీలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అనకాపల్లి రెవెన్యూ డివిజన్‌లో 123 గ్రామాలుండగా 98 గ్రామాల్లో బూత్ స్థాయి సర్వే పూర్తయిందని చెప్పారు. 18 ఏళ్ళు నిండిన యువతీ యువకులు ఆన్‌లైన్ ద్వారా ఓటర్ల జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

పెంఛన్ల సొమ్ము అపహరణ నిందితుల అరెస్టు

ముద్దాయిల్లో సచివాలయ డిజిటల్ అసిస్టెంట్

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలో ఇటీవల సంచలనం సృష్టించిన పింఛన్ల సొమ్ము అపహరణ కేసును అనకాపల్లి జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ మురళీకృష్ణ మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. ఎస్పి కథనం ప్రకారం... అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటకు చెందిన అలజంగి నానిబాబు, విశాఖ జిల్లా గాజువాక ములగాడ హౌసింగ్ కాలనీకి చెందిన దేవిరెడ్డి సాయి కుమార్, మల్కాపురం జనతా కాలనీకి చెందిన చందక సాయి చిన్నప్పటి నుంచి స్నేహితులు. వీరిలో నానిబాబు నక్కపల్లి మండలం జానకయ్యపేట సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. చెడు వ్యసనాలకు బానిసలైన వీరు ముగ్గురు ప్రతి ఆదివారం గాజువాకలోని ఒక చర్చిలో కలుసుకునేవారు. వీరి అవసరాలకు తగిన డబ్బు కోసం నేరం చేసేందుకు పథకం రచించారు. ప్రతి నెలలాగే ఈ ఏడాది ఆగస్టు 31న జానకయ్యపేట వెల్ఫేర్ అసిస్టెంట్ దావరసింగి వెంకటేశ్వరరావు పింఛన్ల సొమ్ము డ్రా చేయడానికి బ్యాంక్‌కు వెళ్లగా, ఆయనతో డివిటల్ అసిస్టెంట్ నానిబాబు కూడా వెళ్లాడు. బ్యాంకు నుంచి రూ.13,78,500 డ్రా చేసి తీసుకొస్తుండగా, అడ్డురోడ్డు నుంచి కోటవురట్ల వెళ్లే మార్గ మధ్యలో ముందస్తు ప్రణాళిక ప్రకారం దేవిరెడ్డి సాయి కుమార్, చందక సాయి వారిని అడ్డగించి వాహనం నడుపుతున్న వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు కంట్లో కారం కొట్టారు. అనంతరం ఆయన వద్దవున్న డబ్బు తీసుకుని సాయికుమార్, చందక సాయి పరారయ్యారు. దీంతో నక్కపల్లి పోలీస్ స్టేషన్లో వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్పీ మురళీకృష్ణ ఆదేశాలతో నర్సీపట్నం అడిషనల్ ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా పర్యవేక్షణలో నానిబాబు ఇన్‌స్టాగ్రామ్ ఐడి ఆధారంగా నక్కపల్లి సిఐ జి.అప్పన్న, ఎస్.రాయవరం, ఎలమంచిలి, కోటవురట్ల పోలీసు సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. కేసును ఛేదించిన పోలీసులు నిందితులు డిజిటల్ అసిస్టెంట్ నానిబాబు, సాయికుమార్, చందక సాయిలను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.12.92 లక్షలు నగదు, ఒక పల్సర్ బైక్, 5 మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు. ఈ కేసును ఛేదించడంలో సహకరించిన పోలీస్ సిబ్బందిని ఎస్పి మురళీకృష్ణ అభినందించారు.

చైన్ స్నాచింగ్ ముద్దాయిల అరెస్టు

కాకినాడ జిల్లా కోటనందూరు మండలం బిళ్ళనందూరు గ్రామానికి చెందిన బొత్స వీరబాబు, అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం ఆశాహబ్బేట గ్రామానికి చెందిన అల్లు నూకరాజు ఒంటరి మహిళలే లక్ష్యంగా నాతవరం, నర్సీపట్నం ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్ నేరాలకు పాల్పడ్డారు. నాతవరం మండలం గన్నవరం గ్రామానికి చెందిన లగుడు రమణమ్మ తన బంగారు గొలుసు తెంపుకుపోయినట్టు నాతవరం పోలీస్ స్టేషన్‌లో ఇటీవల ఫిర్యాదు చేసింది. దీనిపై జిల్లా అదనపు ఎస్పీ సత్యనారాయణరావు, నర్సీపట్నం అదనపు ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా పర్యవేక్షణలో దర్యాప్తు చేసి నమ్మకమైన సమాచారంతో మంగళవారం నాతవరం ఇన్చార్జి ఎస్ఐ రామకృష్ణారావు తన సిబ్బందితో తాండవ జంక్షన్ వద్ద ముద్దాయిలను అరెస్టు చేశారు. వీరు దొంగలించిన సుమారు 4 లక్షల రూపాయల విలువైన మూడు బంగారు చైన్లు, దొంగిలించడానికి వాడిన వాహనాలను మధ్యవర్తిల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో పని చేసిన పోలీసు సిబ్బందిని ఎస్పీ మురళీకృష్ణ అభినందించారు.

ఉపాధ్యాయులకు అందని జీతాలు

ప్రజాశక్తి - యలమంచిలి

సెప్టెంబరు నడుస్తున్నా జూన్ నెల నుంచీ బదిలీ ఉపాధ్యాయులకు జీతాలు అందలేదు. యుటిఎఫ్, ఎపిటిఎఫ్ తదితర ఉపాధ్యాయ సంఘాల నేతలు ఎప్పటికప్పులు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో ఆగస్టు నెల జీతం మంగళవారం ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేశారు. ఇంకా జూన్, జులై నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. జిల్లా పరిషత్, మండల పరిషత్ పరిధిలోని ఉపాధ్యాయులు బదిలీలు, ఉద్యోగోన్నతులపై వచ్చారు. అయితే కొన్ని కార్యాలయాల నుంచి ఎఫ్ఎసి ఉత్తర్వులు రాకపోవడంతో వీరికి జీతాలు రాని పరిస్థితి ఏర్పడింది. కొందరు ప్రధానోపాధ్యాయుల అవగాహన లోపం, ఎస్టీఓలు సైతం సకాలంలో తగిన సూచనలు అందించకపోవడం వంటివి కూడా ఆలస్యానికి కారణంగా యూనియన్ నాయకులు భావిస్తున్నారు. ఇలా జీతాలందని టీచర్లు యలమంచిలి సబ్ ట్రెజరీ కార్యాలయం పరిధిలో వందల సంఖ్యలో ఉన్నట్టు తెలుస్తోంది. జీతాల విడుదలలో జాప్యాన్ని టీచర్లు నిరసిస్తున్నారు. అందరిలాగే తమకూ నెల నెలా చెల్లించాల్సిన బ్యాంకు ఇఎంఐలు ఉంటాయని, జీతాల మీద బతికే ఎక్కువ మంది టీచర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

త్వరలోనే అందుతాయి

రాష్ట్రమంతా కొత్త విధానం ఒకే సారి అమలు కావడంతో కొంత గందరగోళం ఏర్పడ్డ మాట వాస్తవమే. తాము సాయశక్తులా శ్రమించి సమస్యలు పరిష్కరించాం. గూగుల్ రిపోర్ట్స్ సక్రమంగా అవగాహన ఏర్పడని కొందరు ప్రధానోపాధ్యాయులు సకాలంలో స్పందించకపోవడం వలన కూడా కొంత గందరగోళం ఏర్పడింది. సమస్య కొలిక్కి వచ్చిందని. త్వరలోనే అందరికీ జీతాలు అందుతాయి.

- ఉదయకుమార్, యలమంచిలి ఎస్టీఒ

డైట్‌లో 'ఉన్నత భారత్ అభియాన్' ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన ఉన్నత భారత్ అభియాన్ కార్యక్రమాన్ని స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మంగళవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ బీశెట్టి పావని కళాశాలను సందర్శించి కళాశాల దత్తత గ్రామాలు అక్కిరెడ్డి పాలెం, తలారివాని పాలెం, బట్లపూడి, రేబాక, శంకరం గ్రామాలకు వెళ్లి అక్కడ ఉన్న ప్రతి ఇంటిని సందర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, తాగునీరు, కాలుష్య సమస్యలను ప్రజలు వివరించారు. అనంతరం సచివాలయాలు సందర్శించి అక్కడ ఉన్న జనాభా వివరాలు, అక్షరాస్యత,ప్రతి ఇంట్లో పని చేసే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ బి సుధీర్ కుమార్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

14 నుంచి ఎస్‌జిఎఫ్ ఆటల పోటీలు

ప్రజాశక్తి -అనకాపల్లి : ఈనెల 14 నుంచి 16 వరకు మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల కోఆర్డినేటర్ ఎస్వీ నరసింహ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14న అనకాపల్లి జీవీఎంసీ మెయిన్ హైస్కూల్‌లో వాలీబాల్, త్రో బాల్, కబడ్డీ పోటీలు, 15న జీవీఎంసీ గవరపాలెం హైస్కూల్‌లో ఖోఖో, టెన్నికాయిట్, బ్యాడ్మింటన్, 16న ఎన్టీఆర్ స్టేడియంలో బాల్ బ్యాడ్మింటన్, యోగా, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. వ్యాయామ విద్య, పాఠశాల సహాయకులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు 14న ఉదయం 8.30 గంటలకు రిజిస్ట్రేషన్ ఫామ్, ఎండిఎం ఎక్విటెన్స్, క్రీడాకారుల ఎలిజిబిలిటీలతో హాజరవ్వాలని కోరారు. ఇతర వివరాలకు 92471 50037 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

నేటి 'జగనన్నకు చెబుదాం' వాయిదా

ప్రజాశక్తి- అనకాపల్లి : "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమం పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ఉన్నందున, రావికమతంలో బుధవారం జరుగనున్న మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం వాయిదా పడిందని జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20న రావికమతంలో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు

ఎల్ఐసిపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-చోడవరం : ఎల్ఐసి ఎఐఐ చోడవరం బ్రాంచ్ ఆధ్వర్యంలో స్థానిక కళాసీల కళ్యాణ మండపంలో మంగళవారం జీవిత బీమా సంస్థ స్కీమ్స్‌పై ఆ సంస్థ ప్రతినిధులు అవగాహన సదస్సు నిర్వహించారు. చోడవరం సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఐ శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎం నాగరాజు, బ్రాంచ్ ఆఫీసర్ ఏవో గణపతి, ఎన్బి ఆఫీసర్ లాజర్, టిఎస్ పిఎస్ డిపార్ట్మెంట్ రతన్ రాజు, చోడవరం, మాడుగుల, బుచ్చయ్యపేట, చీడికాడ మండలాలకు చెందిన ఎల్ఐసి ఏజెంట్లు, బ్రాంచ్ అధ్యక్షులు ఎన్ మోహన్ రావు, కార్యదర్శి ఎం శంకర్రావు, కోశాధికారి ఎస్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యంతోనే బీసీలకు న్యాయం

ప్రజాశక్తి-చోడవరం : పెత్తందారులకు ఊడిగం చేసినంత కాలం బీసీ సాధికారిత సాధ్యం కాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసని శంకర్రావు అన్నారు. మంగళవారం చోడవరంలో జరిగిన బీసీ సదస్సులో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు అధికంగా ఉన్నప్పటికీ వారికి దక్కవలసిన పదవులు, ఉద్యోగాలు రాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కులగణాంకాలు చేయకపోవడంతో బీసీలకు దేశం మొత్తం మీద తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. పెత్తందారు పార్టీలు బీసీలను వర్గాలుగా విడగొట్టి అధికారాన్ని అనుభవిస్తున్నాయని ఆరోపించారు. ఎక్కడికక్కడ బీసీ సంఘాలను ఏర్పాటు చేసి చైతన్యం చేస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా యువజన విభాగానికి సాగర్‌ను అధ్యక్షుడిగా నియమించినట్లు చెప్పారు. అనంతరం శంకర్రావును పలువురు ఘనంగా సన్మానించారు. చోడవరం మాజీ ఉపసర్పంచ్ మేడిశెట్టి విద్యాసాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో సంఘం జిల్లా నాయకులు బుద్దా లహరి, దిమిలి రాజేష్, మురళి, నేమాలహరి, యాదగిరి సాయి, కనకమహాలక్ష్మి, ఎంపీటీసీ గూనూరు రాజు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి- కశింకోట : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. మండలంలోని ఉగ్గినపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం మంత్రి అమర్‌నాథ్ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి, ఎంపిపి కలగా లక్ష్మి గున్నయ్యానాయుడు, జెడ్పీటిసి దంతులూరి శ్రీధర్ రాజు, వైస్ ఎంపిపి నమ్మి మీనా, వైసిపి నాయకులు మలసాల కిషోర్, గొల్లివిల్లి శ్రీనివాసరావు, తాశీల్దార్ సత్యనారాయణ, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, ఎపిఓ శివ, ఎపిఎమ్ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి స్వప్న, డాక్టర్ రమేష్ పాల్గొన్నారు.

11 నెలలుగా జీతాలివ్వకపోవడం అన్యాయం

ప్రజాశక్తి- దేవరాపల్లి : గ్రామాల్లో చెత్తను సేకరించి సంపద కేంద్రాలకు తరలించి, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న గ్రీన్ అంబాసిడర్లకు 11 నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం దారుణమని సిపిఐ మండల కార్యదర్శి గరికిన రాజు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి గ్రీన్ అంబాసిడర్లను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 11 నెలలుగా జీతాలు ఇవ్వకపోతే వారు, వారి కుటుంబాలు ఎలా బతుకుతాయని ప్రశ్నించారు. ప్రభుత్వం జీతాలు విడుదల చేసే వరకు పంచాయతీల నిధులను సర్పంచులు సర్దుబాటు చేయడానికి కూడా, పంచాయితీల్లో చిల్లిగవ్వ లేకుండా ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులు దారిమళ్లిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

'స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ అభూత కల్పన'

ప్రజాశక్తి-అనకాపల్లి : స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సృష్టించిన అబూత కల్పన అని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు విమర్శించారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం 2014లో అప్పటి తమ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో 42 నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, 2.13 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే, అందులో కుంభకోణం ఉందని చెప్పడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. చంద్రబాబును ఒక్కరోజైనా జైల్లో పెట్టాలని కక్షతోనే రెడ్డి బ్యూరోక్రాట్స్‌ను వాడుకుని అరెస్టు చేశారని ఆరోపించారు. ఇది ముమ్మాటికీ అప్రజాస్వామ్య విధానమన్నారు. రిమాండ్ రిపోర్టులో ఒకచోట రూ.145.37 కోట్లని, మరో పేరాలో రూ.279 కోట్లని పేర్కొందన్నారు. నాటి నైపుణ్య శాఖ కార్యదర్శి రామచంద్రారెడ్డి, అజయ్ కల్లాం రెడ్డి పేర్లు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు లేవని నాగ జగదీష్ ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సమావేశంలో ధనాల విష్ణు చౌదరి, ఆళ్ళ రామచంద్రరావు పాల్గొన్నారు.

కరువు పీడిత రైతులను ఆదుకోవాలి

అనకాపల్లిని కరువు జిల్లాగా ప్రకటించాలి
ఎపి కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిబాబు

ఎండిపోయిన వరి పొలాలను పరిశీలిస్తున్న కౌలు రైతు సంఘం నేతలు

ప్రజాశక్తి -ఎస్ రాయవరం : వర్షాభావంతో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పంటలను నష్టపోయిన బాధిత రైతాంగాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం నాయకులు మండలంలో గెడ్డపాలెం, వమ్మవరం గ్రామాలలో వరి నారుమళ్ళు, ఎండి పోయిన వరి పొలాలను పరిశీలించారు ఈ .సందర్భంగా కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో 24 మండలాలలో తీవ్రమైన కరువు దుర్భిక్ష పరిస్థితులు నెలకొని ఉన్నాయన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఖరీఫ్ సీజన్‌లో 1.34లక్షల ఎకరాలలో వరి సాగు చేయాల్సి ఉండగా, ఇప్పటికి కేవలం 60 వేల ఎకరాల్లో మాత్రమే నాట్లు పడ్డాయన్నారు. ఊడిచిన పొలాలు సైతం సాగునీరు లేక కొనవాడిపోతున్నాయని, మిగతా 74వేల ఎకరాల్లో నారుమళ్ళు ముదిరిపోయి, ఎండిపోతుండగా, ఆయా పొలాల్లో వరినాట్లు వేసే పరిస్థితిలేక బీడులుగా దర్శనమిస్తున్నాయన్నారు. జిల్లాలో కరువు పరిస్థితి అంచనాకు ప్రభుత్వం వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో వ్యవసాయ, రెవెన్యూ అధికారులను పంపించి పాడైన వరినారుమళ్ళు, ఎండి పోయిన వరిపైర్లను గుర్తించి, పంట నష్టాలను అంచనా వేయడం ద్వారా బాధిత రైతులను ప్రభుత్వపర నష్టపరిహారం చెల్లించి ఆదుకోవడంతోపాటు, అనకాపల్లి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి, పంటరుణాల మాఫీ, ప్రత్యామ్నాయ పంటలు వేసేందుకు రైతులకు అవసరమైన విత్తనాల పంపిణీ, ఇతర రాయితీలు, సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే పంటరుణాలు మాఫీ చేసి, పంటల బీమా వర్తింపజేయాలని కోరారు. కరువు ప్రాంతాల్లో రైతులకు, వ్యవసాయ కూలీలకు వెంటనే ఉపాధి హామీ పనులు కల్పించి ఆదుకోవాలని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.బాలకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో ఇంతటి కరువు దుర్భిక్ష పరిస్థితులను ఎన్నడూ చూడలేదన్నారు. ప్రస్తుత దుర్భిక్ష పరిస్థితులకు ప్రకృతి సహకరించక పోవడం ఒక కారణమైతే, చిత్తశుద్ధి, దూరదృష్టిలేని పాలకుల నిర్లక్ష్యం కూడా మరో కారణమన్నారు పోలవరం ఎడమ కాలువ పూర్తయితే అనకాపల్లి జిల్లాలో 1.60 లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని, సుజల స్రవంతి ప్రాజెక్ట్ పూర్తయితే 2.70 లక్షల ఎకరాలకు మొత్తంగా జిల్లాలో 4.30 లక్షల ఎకరాలకు సాగునీరు, అలాగే జిల్లావాసులకు తాగునీటి సమస్య ఉత్పన్నమయ్యేపరిస్థితి ఉండేది కాదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కరువు నుంచి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.

సిహెచ్‌సికి రోగుల తాకిడి

వైద్యానికి భారీగా వచ్చిన రోగులు

ప్రజాశక్తి -కోటవురట్ల : మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు రోగులతాకిడి అధికంగా ఉంది,. మంగళవారం ఓ పి 267 వరకు ఉన్నట్లు డాక్టర్ గోదాదేవి తెలిపారు, ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో అధికమంది వైరల్ ఫీవర్లుతో బాధపడుతున్నారని, సిహెచ్‌సికి వచ్చిన రోగులకు అవసరమైన వైద్యపరీక్షలు నిర్వహించి ,మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే డెలివరీ కేసులు అధికంగా ఉన్నాయని, హెల్త్ సెంటర్లో ట్యూబెక్టమీ ఆపరేషన్లు కూడా చేస్తున్నట్లు వెల్లడించారు, రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన మందులు కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

ఎఎల్ పురంలో పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-గొలుగొండ : ఏఎల్‌పురం శివాలయం వద్ద మంగళవారం స్థానిక పశువైద్యురాలు డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వెటర్నరీ నర్సీపట్నం సహాయ సంచాలకులు డాక్టర్ రాంబాబు, గొలుగొండ, చోద్యం పశువైద్య కేంద్రాల డాక్టర్లు రమేష్, రామ్మోహన్ పాల్గొని పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. శిబిరంలో 13 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు, 30 జీవాలకు నట్టల నివారణ మందులు అందించారు. ఒక ఎద్దుకు శస్త్ర చికిత్స చేశారు. గొలుగొండ మండలానికి చెందిన పశు వైద్య సహాయకులు, సంచార పశు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

వార్డుల్లో వైసిపి ఆత్మీయ సమావేశాలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వైసిపి తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ విశాఖ లాసన్స్ బే కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం 12వ వార్డు వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం ఎంఎల్‌ఎ స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన అవసరముందన్నారు. అనంతరం 16వ వార్డు కార్యకర్తల సమావేశాన్ని వార్డు ఇన్‌ఛార్జి మొల్లి అప్పారావు అధ్యక్షతన నిర్వహించారు. అలాగే గడప గడపకూ వైసిపి కార్యక్రమాన్ని 28వార్డు నెహ్రూ నగర్ సచివాలయం పరిధి రాంనగర్, నెహ్రూ నగర్‌లో నిర్వహించారు. వార్డు ఇన్‌ఛార్జి పల్లా దుర్గారావు పాల్గొన్నారు.

24న గుంటూరులో బిసి సంఘం సమావేశం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: ఈనెల 24న రాష్ట్రస్థాయిలో బిసి సంఘం విస్తృత సమావేశం గుంటూరులో నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు తెలిపారు. మంగళవారం నర్సీపట్నంలో మీడియాతో మాట్లాడుతూ గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి బిసి సంఘం విస్తృత సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ, ప్రణాళికపై చర్చిస్తామన్నారు. బిసి సంఘం అనకాపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పులిగా రామ్మోహన్ మురళిని, నర్సీపట్నం నియోజకవర్గానికి అధ్యక్షుడిగా దుర్గారావును నియమించినట్లు తెలిపారు. . కార్యక్రమంలో బొడ్డేపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కోసూరు సూరిబాబు , నియోజకవర్గ బిసి అధ్యక్షులు దుర్గారావు, సలహా కమిటీ ఛైర్మన్ తంగేటి ఆచారి అధికార ప్రతినిధి లావరాజు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి -కోటవురట్ల : మండల కేంద్రంలో మర్రిచెట్టు సమీపంలో ఆక్రమణలపై రెవెన్యూ ఆర్అండ్ బి అధికారులు మంగళవారం చర్యలు చేపట్టారు, పోలవరం రోడ్డు సమీపంలో ఉన్న రెండు కమ్మల పాకలను జెసిబి సహాయంతో తొలగించారు, ఈ సందర్భంగా ఆర్అండ్‌బి జెఇ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఉర్దవరావు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవని సూచించారు. కార్యక్రమంలో విఆర్ఒ అప్పారావు పాల్గొన్నారు.

ప్రొక్లెయినర్‌తో ఆక్రమణలను తొలగిస్తున్న యంత్రాంగం

దళితులకు భూములు అప్పగించాలని ధర్నా

సిపిఎం ఆధ్వర్యాన ధర్నా చేస్తున్న దళితులు

ప్రజాశక్తి -ఎస్ రాయవరం : మండలంలో వేంగిరి గ్రామంలో దళితులకు ఇచ్చిన డి.ఫారం భూములను వెంటనే దళితులకు అప్పగించాలని సిపిఎం నాయకులు ధర్నా నిర్వహించారు. మంగళవారం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట దళితులకు కేటాయించిన భూములను ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.బాలకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.

దగ్గరుండి రోడ్డులోని గోతులను కప్పిస్తున్న సర్పంచ్

ప్రజాశక్తి -రావికమతం :మండలంలోని తట్టబంధ వద్ద చెరువులను తలపించేలా ఉన్న ఆర్అండ్‌బి రోడ్డులోని గుంతలను క్వారీ బుగ్గితో పూడ్చుతున్నట్లు సర్పంచ్ గోకివాడ రమణ తెలిపారు.

రహదారిలో గోతుల పూడ్చివేత

రావికమతం నుంచి తోటకూరపాలెం మీదుగా తాళ్లపాలెం వెళ్లే రోడ్డు మార్గమధ్యలో తట్టబంద మెయిన్ రోడ్డు సెంటరుల పూర్తిగా గోతులమయమై పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా బైకిస్టులు, పాదచారులు ముందుకు సాగలేని పరిస్థితి. తరచూ పలు ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. దీనిని గమనించిన సర్పంచ్ చొరవ తీసుకొని, రోడ్డుపై ఉన్న గుంతలను క్వారీ బుగ్గితో పూడ్చే పనులు చేపట్టారు. సర్పంచ్ చొరవను గ్రామస్తులతోపాటు వాహనదారులు అభినందిస్తూ, ఆనందం వ్యక్తం చేశారు.

పౌష్టికాహారంపై అవగాహన

పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న మంగతాయారు

ప్రజాశక్తి-గొలుగొండ : మేజర్ పంచాయతీ ఏఎల్‌పురం అంగన్వాడీ కేంద్రం-4లో అంగన్వాడీ కార్యకర్త మంగతాయారు ఆధ్వర్యంలో మంగళవారం పోషణ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బాలింతలు, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.

మంచినీటి బోరుకు మరమ్మతులు

ప్రజాశక్తి - రావికమతం :కవగుంట పంచాయతీలోని సాసుబుల్లి దేవుళ్ళు ఇంటి సమీపంలో పాడైన మంచినీటి బోరుకు మంగళవారం మరమ్మతులు చేపట్టారు. బోరు పాడవ్వడంతో తాగునీటికి పడుతున్న ఇబ్బందులను ఆ ప్రాంతీయులు తన దృష్టికి తేగా వెంట్ ఆర్డబ్ల్యుఎస్ మెకానిక్ సోమనాయుడును బాగు చేయించినట్లు కవగుంట సర్పంచ్ దాసరి సూర్య కుమారి వరహాలు తెలిపారు. గ్రామంలో మంచినీటికి ప్రజలు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో సమస్య తెలిసిన వెంటనే బాగుచేయించినట్లు సర్పంచ్ తెలిపారు.

దగ్గరుండి బోరు బాగుచేస్తున్న సర్పంచ్

15న 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి -కోటవురట్ల : ఈనెల 15వ తేదీ శుక్రవారం కోటవురట్లలో నిర్వహించనున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమం విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ అన్నారు మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాంపై ప్రజలకు అవగాహన కలిగేలా సచివాలయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు, జిల్లా స్థాయి అధికారులు అంతా హాజరుకానుడడంతో సంబంధిత అధికారులు అంతా సమాచారం సిద్ధం చేసుకోవాలన్నారు, కార్యక్రమంలో ఎంపిడిఓ కాశీ విశ్వనాథరావు, ఉప తాహసిల్దార్ సోమశేఖర్, ఈ ఓపిఆర్డి సుబ్రహ్మణ్యం, హౌసింగ్ ఇంజనీర్ జగదీశ్వరరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అధ్వాన రహదారితో అవస్థలు

బురదమయంగా ఉన్న గోదాము రహదారి

ప్రజాశక్తి -కోటవురట్ల : మండల కేంద్రంలోని పౌరసరఫరాల గిడ్డంగికు వెళ్లే రహదారి అధ్వానంగా ఉండడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు, గోదాముకు వెళ్లే మార్గంలో వ్యవసాయ శాఖ రైతు భరోసా కేంద్రం, ఉప ఖజానా కార్యాలయం, శాఖ గ్రంథాలయం ఉన్నాయి. ఆయా కార్యాలయాలతోపాటు గోదాముకు వెళ్లే ప్రజలు సరైన మార్గం లేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే దిక్కులేదని వాపోతున్నారు.కొన్ని సందర్భాల్లో గోదాం నుంచి సరుకులతో వచ్చిపోయే వాహనాలు, అధ్వానంగా ఉన్న రోడ్డులో దిగబడిపోవడంతో అవస్థలు పడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి గోదాముకు వెళ్లే రోడ్డు బాగుచేయాలని పలువురు కోరుకుంటున్నారు.

చింతకాయల వరహాల దొరకు ఘననివాళి

దొర విగ్రహానికి నివాళులర్పిస్తున్న కౌన్సిలర్ పద్మ

ప్రజాశక్తి - నర్సీపట్నం టౌన్: మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తండ్రి చింతకాయల వరహాలు దొర వర్థంతి సందర్భంగా అయ్యన్న వ్యవసాయ క్షేత్రం వద్ద నూతనంగా నిర్మించిన దేవాలయంలో మంగళవారం కుటుంబ సభ్యులు ఘన నివాళులు అర్పించారు. మున్సిపాలిటీ కౌన్సిలర్ అయ్యన్న సతీమణి చింతకాయల పద్మావతి, చింతకాయల రాజేష్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో వరహాలు దొర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

ముగిసిన గవర్నర్ విశాఖ పర్యటన

గవర్నర్‌కు వీడ్కోలు పలుకుతున్న కలెక్టర్, ఇతర అధికారులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ జిల్లాలో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ నాలుగు రోజుల పర్యటన ముగిసింది. ఈ నెల 8 నుంచి నాలుగు రోజుల పాటు విశాఖ జిల్లాలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం విజయవాడకు తిరిగి బయలుదేరారు. విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, ఇతర అధికారులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.

తూర్పు నావికా దళ సందర్శన

అంతకుముందు గవర్నర్ తూర్పు నావికా దళాన్ని సందర్శించారు. అయనకు తూర్పు నావికా దళ కమాండింగ్ ఆఫీసర్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ సాదర స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ ఈస్టర్న్ ఫ్లీట్ స్వదేశీయంగా నిర్మించిన గైడెడ్ మిస్సైల్ స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ శివాలిక్‌ను సందర్శించారు. హార్బర్‌ను పడవ ప్రయాణం చేసి నేవల్ డాక్‌యార్డ్‌లోని సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.

లోకేష్‌తో బైరా దిలీప్ చక్రవర్తి భేటీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రాజమండ్రిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను బైరా ఫౌండేషన్ చైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి కలిసి సంఘీభావం ప్రకటించారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. వైసిపి అరాచక పాలనపై పోరాటానికి అంతా సిద్ధమని అన్నారు. లోకేష్‌ను కలిసిన వారిలో నారా రోహిత్, ఉత్తరాంధ్ర టిడిపి ఇన్‌ఛార్జి దామరచర్ల సత్య, సీనియర్ నేతలు కళా వెంకట్రావు, నిమ్మకాయల చినరాజప్ప, మాజీ స్పీకర్ ప్రతిభా భారతి, బ్రహ్మనాయుడు, బషీర్, హరీష్ బాబు, భరత్, బండారు అప్పలనాయుడు, మహాసేన రాజేష్, ఆరేటి ప్రకాశ్, కోట్ని బాలాజీ తదితరులు ఉన్నారు.

వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి

కేడిపేట ఎస్ఐ ఉపేంద్ర

ప్రజాశక్తి-గొలుగొండ : వినాయక చవితిని పురస్కరించుకొని మండపాల ఏర్పాటుకు నిబంధనలు పాటించడంతోపాటు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కేడిపేట ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ మందుగుండు సామగ్రి వినియోగించరాదన్నారు. విగ్రహ ప్రతిష్ఠ, నిమజ్జనం సమయంలో వాహన నడిపే డ్రైవర్ మద్యం తాగకుండా, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మండపాల వద్ద లేదా ఊరేగింపు సమయంలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలను చేయకూడదన్నారు. దీపారాధన సమయంలో, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనల మేరకు శబ్ద కాలుష్యం లేకుండా చూసుకోవాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా మండపాల ఏర్పాటు,వాటి నిర్వహణ చేపట్టాలన్నారు. ఊరేగింపు సమయంలో అశ్లీల నృత్యాలు, ప్రదర్శనలు, బాణసంచా పేలుళ్లు ఏర్పాటుచేస్తే నిర్వాహకులపై చట్టరీత్యా తగు చర్యలు తప్పవన్నారు. నిర్దేశించిన సమయాల్లో నిమజ్జనం ఊరేగింపు ప్రారంభించి, పూర్తి చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలన్నారు. అనుమతి పొందిన ప్రదేశాల్లో తప్ప వేరే ఇతర ప్రదేశాల్లో నిమజ్జనం చేయరాదన్నారు. విగ్రహ ప్రతిష్ఠ, ఊరేగింపు సమయాల్లో ప్రజలు, ఆస్తులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా కమిటీ సభ్యులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో..అక్షర సత్యాలతో ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో 43వ వసంతంలోకి అడుగిడిన ప్రజాశక్తి దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు
Hanumantha Rao M.P.D.O. | Parthasaradhi A.O. | Laxman Rao Jr. Asst. | J.Chinna Babu EOPRD
PANCHAYAT SECRETARY'S
L.Seshu Cherlopalem | K.Satyanarayana Murthy Gunupudi | B.Kavitha Rani Srungavaram
K.Srinivasa Rao M.B.Patnam | Hussain Shaik Gannavaram | K.Chandra Rao Madhavanagaram
P.Ramana Y.D.Peta | T.Shiva Chammachintha | R.Simhadri Naidu Manyapuratla
నాతవరం మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
యలమంచిలి రఘురామచంద్రరావు సర్పంచ్, సిహెచ్.నాగాపురం
పోలిరెడ్డి రాజుబాబు సర్పంచ్, కొత్తమల్లంపేట
నిద్ర దేముడు నాయుడు సర్పంచ్, అమ్మపేట
గొలుగొండ మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయభావాలతో.. అక్షర సత్యాలతో ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో 43వ వసంతంలోకి అడుగిడిన ప్రజాశక్తి దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు
ఎం.దుర్గారాణి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు
బి.సుబ్బలక్ష్మి నక్కపల్లి ప్రాజెక్టు అధ్యక్షురాలు
ఆర్.లక్ష్మీరాజ్యం గొడిచెర్ల సెక్టార్ నాయకురాలు
ఐ.కవిత వేంపాడు సెక్టార్ నాయకురాలు
పి.రమణమ్మ నక్కపల్లి సెక్టార్ నాయకురాలు
ఎ.పి.అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్
నక్కపల్లి మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అభ్యుదయ భావాలతో.. అక్షర సత్యాలతో ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో 43వ వసంతంలోకి అడుగిడిన ప్రజాశక్తి దినపత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు
అడిగర్ల అప్పలనాయుడు నర్సీపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.డి.పి. మండల పార్టీ అధ్యక్షులు, కొత్తకోటపేట
అడిగర్ల గోపాలకృష్ణ సర్పంచ్, చోద్యం
గొలుగొండ మండలం, అనకాపల్లి జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
డా॥ లాలం వంశీకృష్ణ MD (General Medicine)
బి.పి, షుగర్, గుండె, థైరాయిడ్, ఆయాసం, పక్షవాతం, ఫిట్స్, కీళ్ళు, కిడ్నీ, కాలేయ సమస్యలు, మలేరియా, డెంగ్యూ,తలనొప్పి. తదితర దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స అందించును.
ప్రతి బుధవారం ఉచిత ఓ.పి. మరియు షుగర్ పరీక్షలు చేయబడును.
ప్రతి బుధవారం గర్భిణీ స్త్రీలకు ఉచితముగా ఓ.పి. మరియు స్కానింగ్ చేయబడును.
డాక్టర్ జి.విజయశాంతి ఎం.బి.బి.ఎస్., డి.జి.ఓ., స్త్రీ మరియు ప్రసూతి నిపుణులు
లైఫ్‌లైన్ హాస్పటల్
24 గంటలు అత్యవసర సేవలు
సబ్‌కలెక్టరేట్ ఆఫీస్ ఎదురుగా, మెయిన్‌రోడ్, నర్సీపట్నం.
సెల్ : 9908649919,7972946390

Prajasakti 43rd Anniversary Greetings...
KARUNYA SCHOOL & COLLEGE
Kothaveedi Narsipatnam - 531116
9849781684
ENTER TO LEARN - LEAVE TO SERVE
Our Mission To prepare learner - sensitive young generation with requisite knowledge and skills to contribute to a better society
Our School-cum-College, which has a striking multi-storey building with wide and safe staircase and with spacious, airy class rooms having cross aeration and natural light, is situated in a pollution free, noise free location, encompassing lush green garden and lawn. The School-cum-College is put under complete CCTV surveillance and it can boast of having fire protection design and necessary fire safety devices.
KONETI RAJUBABU Correspondent
Our Vision To foster educational excellence among students and ensuring success in a rapidly changing world
OUR VALUES
PASSION COMMITMENT DEPENDABILITY ETHICS POSITIVITY HONESTY LOYALTY EFFICIENCY OPTIMISM RELIABILITY